క్లుప్తంగా

నేడు మండల సమావేశం

మారేడుమిల్లి: స్థానిక ఆదివాసీ వర్తక కేంద్రం వద్ద ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి వైఎస్సార్‌సీపీ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి శనివారం తెలిపారు. సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా నాయక్



రాజవొమ్మంగి: మండలంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా జి.సీతారాం నాయక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మారేడుమిల్లి నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏఈగా పనిచేసిన బి.నారాయణ మారేడుమిల్లి ట్రాన్స్‌ఫర్ అయ్యారు.

మణిపూర్ బాధితులకు ఆర్థిక సాయం



సేకరించిన విరాళాన్ని సంఘం అధ్యక్షుడికి అందజేస్తున్న ప్రతినిధులు

రాజవొమ్మంగి: మణిపూర్ బాధితులకు స్థానిక క్రైస్తవ సంఘాలు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని లాగరాయి ఎఫ్రాత్ ప్రార్థనా మందిరంలో శనివారం జరిగిన సమావేశంలో ఐక్య క్రైస్తవ సంఘాల కాపరులు మణిపూర్ బాధితుల కోసం రూ. 20వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. మోషేరాజు, సాల్మన్ రాజు, కిషోర్‌కుమార్, జోషెఫ్ తదితర క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



వాలీబాల్ కిట్లను అందజేస్తున్న మహేష్

కొయ్యూరు: గిరి యువత క్రీడల్లో రాణించాలని జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్ కోరారు. ఆటల ఉత్తమ ప్రతిభ చాటడంతో సొంత గ్రామానికి, దేశానికి కూడా మంచి పేరు తీసుకురావచ్చని తెలిపారు. దివంగత మాజీ ఎమ్మెల్యే దేముడు మెమోరియల్ ప్రాంగణం వద్ద అంతాడ, వెలగలపాలెం గ్రామాలకు చెందిన క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను ఆయన శనివారం పంపిణీ చేశారు. ఎంపీ మాధవి ఆటలను ప్రోత్సహించేందుకు వీలుగా అనేక ప్రాంతాల్లో వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారన్నారు. సర్పంచ్‌లు సుర్ల చంద్రరావు, ఇరువాడ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ-కేవైసీ తప్పనిసరి



జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

రాజవొమ్మంగి: మండలంలో 11,022 ఎకరాలలో వివిధ పంటలు సాగవుతున్నాయని, ఇప్పటి వరకు 10,512 ఎకరాలకు ఈకేవైసీ పూర్తయినట్టు వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు శనివారం తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటుచేస్తున్న పంట నమోదు జాబితాలను రైతులు సరిచూసుకోవాలని కోరారు. ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. మండలంలో 5,200 ఎకరాల్లో జీడిమామిడి, 4,800 ఎకరాల్లో వరి సాగవుతుందని, ఇప్పటికే ఈకేవైసీ పూర్తి చేశామన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

వీఆర్ పురం: పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని, వారి త్యాగాలను స్మరించుకోవాలని ఏఎస్ఐ రాధాకృష్ణ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని వీఆర్ పురంలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు ఏఎస్సై చెప్పారు. హెచ్‌ఎం బాబూరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చెంతకే మెరుగైన వైద్యం



కొయ్యూరులో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్, చిత్రంలో అధికారులు, నేతలు



రంగశీలలో పాల్గొన్న ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు మత్స్యలింగం, నేతలు



పైనంపాడులో శిబిరానికి తరలివచ్చిన గిరిజనులు

కొయ్యూరు: మండలంలోని మర్రివాడ సచివాలయం వద్ద శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే కార్పొరేట్ వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో అనేక సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మేలు చేసిందన్నారు. పింఛన్లను లబ్ధిదారుల ఇంటికే వచ్చి అందించడం, రైతు భరోసా ద్వారా అన్నదాతకు ఆర్థిక సాయం, నాడు-నేడుతో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. గత నాలుగు సంవత్సరాల్లో ప్రజలు ఎలా ఉన్నారో కనీసం పలకరించడానికి కూడా రాని కొన్ని పార్టీల నేతలు ఇప్పుడు వల్లమాలిన ప్రేమను ఒలకబోస్తూ ఓట్ల కోసం వస్తారని వారికి ప్రజలు సరైన విధంగా బుద్ధి చెప్పాలని కోరారు. సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకే ప్రభుత్వం సేవలందిస్తోందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ,మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, సర్పంచ్ సత్యవతి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి సుమర్ల సూరిబాబు, ఎంపీడీవో లాలం సీతయ్య, తహసీల్దార్ తిరుమలరావు, సీడీపీవో విజయకుమారి, మాజీ సర్పంచ్ తాతారావు తదితరులు పాల్గొన్నారు. శనివారంతో మండలంలోని జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ముగిసినట్టు అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా 19 శిబిరాలు నిర్వహించినట్టు అవసరమైన వారికి శస్త్రచికిత్సలకు సిఫార్సుచేసినట్టు తెలిపారు.

హుకుంపేట: మండలంలోని రంగశీల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం తదితరులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో 385 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యాధికారులు గాయత్రి, యమున, నవీన్, దినేష్, డీటీ రంగారావు, ఈవోపీఆర్డీ అశోక్, సీడీపీవో బాలచంద్రమణి, మండల పార్టీ అధ్యక్షుడ కొండబాబు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పి.సింహాచలం, సాంస్కృతిక విభాగ జిల్లా అధ్యక్షుడు దిలీప్‌కుమార్, మండల పార్టీ ఉపాధ్యాక్షుడు చిన్నబ్బి, జేసీయస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, సర్పంచ్ తాంగుల ముత్యాలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుశీల, నాయకులు సదాశివరాజు, మోహన్‌దాస్, జయరామ్, లక్ష్మయ్య, రాజారావు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని పైనంపాడు పంచాయతీ కేంద్రంలోని శనివారం జగనన్న ఆరోగ్య సురక్షను నిర్వహించారు. లంగుపర్తి వైద్యాధికారిని మంజుభార్గవి గిరిజనులకు వైద్యసేవలను అందించి, ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు సీమ, చెల్లమ్మ, ఎంపీటీసీ సభ్యుడు తమ్మన్న, నాయకులు సుబ్బారావు, లక్ష్మణ్, గుండన్న, బోజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే
జగనన్న లక్ష్యం



పింజరికొండలో స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్లు అందజేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

అడ్డతీగల: ప్రజలకు సుపరిపాలన అందించడమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు అన్నారు. మండలంలోని పింజరికొండ, చిన్న అడ్డతీగల, చేనుపాకలు గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 325 గడపలను వారు సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, సమస్యలను అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు మాట్లాడుతూ ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు నగదు ఎంతమేరకు అందిందనే విషయాలను వివరించారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ, ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, వైస్ ఎంపీపీ కరణం వీర వెంకట సత్యనారాయణ, సొసైటీ చైర్‌పర్సన్ తోట రాజేశ్వరరావు, మండల జేసీఎస్ కన్వీనర్ నక్కా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ టిల్లర్లు పంపిణీ

పింజరికొండ, చిన్న అడ్డతీగల గ్రామాల్లో ఇద్దరు రైతులకు 90 శాతం రాయితీపై పవర్ టిల్లర్లను ఎమ్మెల్యే ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంతబాబు శనివారం అందజేశారు. పింజరికొండ గ్రామంలో యువతకు వాలీబాల్ కిట్లను ఎమ్మెల్యే ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంత బాబు శనివారం పంపిణీ చేశారు.

సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలి



పాడేరులోని సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పార్టీ నేతలతో సమావేశమైన యాదవ్



వయ్యా గ్రామంలో ర్యాలీ చేస్తున్న నాయకులు



రాజవొమ్మంగిలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణ

సాక్షి, పాడేరు: పాడేరు పట్టణంలో వర్తక సంఘం నేతలతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శనివారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 30 న పాడేరులో చేపట్టనున్న సామాజిక సాధికార సదస్సు బస్సు యాత్ర విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నవరత్నాల పథకాల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ నారాయణమూర్తి, పార్టీ కేంద్ర కార్యాలయం ప్రతినిధి పవన్‌కుమార్, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు, వర్తక సంఘం పెద్దలు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: కితలంగి పంచాయతీలో వయ్యా, పరిశీల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు మాట్లాడుతూ పాడేరులో చేపట్టనున్న సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ హరి, మాజీ ఎంపీటీసీ భాస్కరరావు, నాయకులు రాందాసు, అప్పలరాజు పాల్గొన్నారు.

కొయ్యూరు: రాజేంద్రపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ సోమవారం పాడేరులో జరగనున్న సామాజిక బస్సు యాత్రకు నాయకులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. సమన్వయ ఇన్‌చార్జి కె.మోహన్‌యాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు,మండల పార్టీ మండల అధ్యక్షుడు బాబులు, సచివాలయ కన్వీనర్ సుధాకర్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ నూకాలు, ఎంపీటీసీ అప్పారావు, శేఖర్, తిరుపతి, వనంబాబు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: ఈనెల 30న పాడేరులో నిర్వహిస్తున్న సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని పార్టీ పరిశీలకుడు రవి సుధాకర్ కోరారు. ఎంపీపీ బోయిన కుమారి, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ చైర్మన్ గిరి ప్రసాద్ పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ వచ్చే నెల 9 నుంచి నిర్వహించనున్న ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కన్వీనర్ మురళీకృష్ణ , వైస్ ఎంపీపీలు చంద్రరాణి, రాజేశ్వరి, సర్పంచ్ శివ, చంద్రుడు, ఆదిరాజు, సత్యనారాయణ, శుభలక్ష్మి, ఎంపీటీసీలు లోవలక్ష్మి, నిర్మలాదేవి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొనఆనరు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న ఎంపీపీ రమేష్, తహసీల్దార్ తిరుమలరావు

కొయ్యూరు: ఇటీవల పిడతమామిడిలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన సుర్ల బాలకృష్ణ కుటుంబానికి అండగా ఉంటామని ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు హామీ ఇచ్చారు. వారు శనివారం పిడతమామిడిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన అన్ని రకాల సర్టిఫికెట్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి కొంత నగదు సాయం చేశారు. తహశీల్దారు తిరుమలరావు, జేసీఎస్ కన్వీనర్ బండి సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, జిల్లా కార్యదర్శి గాడి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు బి.అప్పారావు, సర్పంచ్ సత్యవతి, నేతలు చిన్నారావు శేఖర్, తిరుపతి, వనంబాబు, తాతారావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం



ట్యాంక్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ జ్యోతి

అరకులోయటౌన్: మండలంలోని మాడగడ పంచాయతీ బెంజిపూర్ గ్రామంలో తాగునీటి పథకం నిర్మాణ పనులను సర్పంచ్ మండియకేడి జ్యోతి, ఎంపీటీసీ సభ్యురాలు సానాయి లక్ష్మీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరి గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాదాన్యత నిస్తుందన్నారు. ఇందులో భాగంగా బెంజిపూర్ గ్రామంలో జల్‌జీవన్ మిషన్ ఆధ్వర్యంలో తాగునీటి పథకం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. పనులు పూర్తయితే గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమౌతుందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ వినీల మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ నిధులు రూ. 22 లక్షలతో బోరు నిర్మించి, మోటార్ ఏర్పాటు చేశామన్నారు. 20 వేల లీటర్ల తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి పనులు ప్రారంభించామన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్‌తోపాటు 15 టాప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. నాయకులు అప్పాలు, బాలరాజు, వార్డు సభ్యుడు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

గంగవరం : సూరంపాలెం పంచాయతీలో ఉపాధి పనుల నిర్వహణ, సర్పంచ్ బి.శివ దొర ఆధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పంచాయతీలో 2024–25 ఆర్థిక సంవత్సరంలో 28,500 పని దినాలు కల్పించాలనే లక్ష్యంగా నిర్ణయించామని, వేతనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీవో కృష్ణంరాజు, ఈసీ పద్మనాభం పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి పనులు

డుంబ్రిగుడ: ఉపాధి హామీ పథకం పనులపై మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోషల్ ఆడిట్ సమావేశం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వం ఉపాధి పనులు కల్పిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వాల్మీకి జీవితం ఆదర్శనీయం



వెలగలపాలెంలో వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న శివప్రసాద్, మహేష్, సర్పంచ్‌లు



వేటమామిడిలో వాల్మీకి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాఘవ తదితరులు



మారేడుమిల్లి కొత్తకాలనీలో వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్థానికులు



రాజవొమ్మంగిలోని జరిగిన వేడుకలో పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు



వై.రామవరంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలో నాయకులు, గ్రామస్తులు



దేవీపట్నంలో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న వాల్మీకి సంఘం నాయకుడు స్మిత్

రంపచోడవరం: జిల్లా వ్యాప్తంగా వాల్మీకి మహర్షి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా జరిగిన కార్యక్రమాల్లో పలువురు మాట్లాడుతూ వాల్మీకి జీవితం తరతరాలకు ఆదర్శనీయమన్నారు. రామాయణం వంటి ఇతిహాసాన్ని రచించి మానవాళికి జీవన బాటలు వేశారన్నారు. రామాయణం నేటికీ మానవాళికి దిక్సూచిగా నిలిచిందన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏపీవో జనరల్ సీహెచ్.శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, ఏపీడీ రాంబాబు, ఈఈ భాను, ఎంపీహెచ్‌వో పీటర్ సిబ్బంది పాల్గొన్నారు.

కొయ్యూరు: వెలగలపాలెంలో జరిగిన కార్యక్రమంలో నేను సైతం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు కుశిరెడ్డి శివప్రసాద్, జిల్లా గ్రీవెన్స్ కమిటీ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సర్పంచ్‌లు ఇరువాడ సత్యనారాయణ, కిముడు సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు లోకుల సోమాగాంధీ, కిరణ్ మాస్టార్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : స్థానిక కొత్తకాలనీలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు, సర్పంచ్ కొండా జాకబ్, వైస్ ఎంపీపీ లక్కోండ రవికుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అనిల్ ప్రసాద్ (బాబీ), వాల్మీకి సంఘం నాయకులు సువర్ణ కుమార్, బుజ్జి, ప్రణీత్, దావీద్, వార్డు మెంబర్ సతీష్ కుమార్, అజిత్, భాను తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ చైతన్య వేదిక సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎం.సూరిబాబు, దళిత సమాజ్ సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎస్.రాజు, నేతలు శ్రీకాంత్, త్రిమూర్తులు, రమణారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. దళిత సమాజ్ సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడే రాజు పేదలకు చీరలు పంపిణీ చేశారు.

దేవీపట్నం: పెద్దూరు గ్రామంలో జరిగిన వేడుకలో స్థానిక జీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు వాల్మీకి యూత్ సంఘం నాయకుడు దూడ స్మిత్ నోటుపుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, స్వీట్లు అందజేశారు. నాయకులు రామారావు, ల శరత్ చంద్, వెంకటవర ప్రసాద్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల/రాజవొమ్మంగి: అడ్డతీగల మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, వాల్మీకి సంఘం ప్రతినిధులు పండు, ప్రభాకరరావు, రమేష్, సర్పంచ్ నాగులపల్లి రాఘవ, దీశ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి మండలంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, వైస్ ఎంపీపీ జుర్రా రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు లోవకుమారి, ఎంపీడీఓ యాద గిరీశ్వరరావు, నాయకులు మురళీకృష్ణ, వెంకటేష్‌రాజు, అప్పారావు, చిన్నారావు, సత్తిబాబు, శాంతకుమారి, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో పలువురు మాట్లాడుతూ వాల్మీకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

తెగుళ్ల నివారణకు సూచనలు



తడిగిరిలో వరి పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

హుకుంపేట: తడిగిరి పంచాయతీలో వరి పొలాలను ఏరువాక కేంద్ర సమన్వయకర్త డాక్టర్ జె.జగన్నాథం శనివారం పరిశీలించారు. పంటకు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తెగుళ్ల నివారణకు లీటర్ వేప నూనెలో 5 లీటర్ల నీటితో పైమట్రోజైన్ 6గ్రాములు చొప్పున 200లీటర్ల మందును పిచికారీ చేయాలని, కాలిబాటలు వేసుకోవాలని సూచించారు. ఏరువాక కేంద్రాం విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ పి.వెంకటరావు, ఏవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు



రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో రోగిని పరామర్శిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి

రంపచోడవరం: స్థానిక ఏరియా ఆస్పత్రిని జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మీ శనివారం సందర్శించారు. రోగులను పరామర్శించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. ఆమె మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందుతున్నాయన్నారు. వైద్య నిపుణులను నియమించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం

వై.రామవరం: మండలంలోని వెదురునగరం గ్రామంలోని సాయిరాం ఆశ్రమ దేవాలయాల ప్రాంగణంలో శనివారం చండీ హోమం నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకుడు సాయిరాం గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ లోక కల్యాణార్థం హోమం ఇతరత్రా పూజా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామానికి చెందిన రేణుకాలమ్మ మహంకాళీ అమ్మవారి దేవాలయ గిరిజన ప్రధాన అర్చకులు ముర్ల రాజారెడ్డి, మైదాన ప్రాంతం నుంచి వచ్చిన వేదపండుతులు, వందలాది మంది భక్తులు, పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధన

గంగవరం : స్థానిక రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సావాలు ముగింపు పురస్కరించుకొని శనివారం మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

రైతులకు అండగా ప్రభుత్వం



గ్రామసభలో వైస్ ఎంపీపీ గంగాదేవి, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు

గంగవరం : మండలంలోని కొత్తూరు, సూరంపాలెం గ్రామాల్లో ఈ-క్రాప్ నమోదుపై శనివారం గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావుదొర మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, అన్నదాతకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ-క్రాప్ నమోదుపై వ్యవసాయ సహాయకులు రెహానాసుల్తానా, గ్రేస్‌లు వివరించారు. కొత్తాడ పరిధిలో 1350 ఎకరాలు, గంగవరం పరిధిలో 1212 ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు చేసినట్టు చెప్పారు. కొత్తాడలో ఈ-క్రాప్ సోషల్ ఆడిట్ గ్రామసభలు నిర్వహించినట్టు తెలిపారు.